# ఉన్నది బ్రహ్మమొక్కటే!

## సద్గురు శ్రీనాన్నగారి అద్వైత బోధనలు



శ్రీ రమణ క్షేత్రం. జిన్నూరు

"మన హృదయంలో ఒక నిజం ఉంది. దానికి మనోదేహములతో సంబంధము లేదు. ఆ నిజముతో మమేకం కావాలి. అదే జ్ఞాన స్వరూపం. అప్పుడు తనకంటే భిన్నంగా ఏదీ ఉండదు కాబట్టి ఇది స్వీకరించాలి, ఇది విడిచిపెట్టాలి అను కల్పన కలుగదు."

"మనం ఈ లోకంలోకి ఆత్మానుభవం పొందటమనే ప్రధానమైన గమ్యంతో వచ్చాం. అందువలన మనస్సును బాహ్య విషయచింతనలతో క్షోభపెట్టకుండా దైవముపై ఏకచింతన ద్వారా మనోనాశనం జరిగేటట్లు సాధన చేయాలి."

"మనకు బ్రహ్మం అనుభవము లోకి రాలేదు. కాబట్టి ప్రపంచాన్ని బ్రహ్మేతరముగా చూస్తున్నాం. సంసారమంటే మనుషుల సంసారం కాదు. బ్రహ్మేతరముగా ఏది కనిపించినా అది సంసారమే."

– సద్గురు శ్రీనాన్నగారు

# ఉన్నది బ్రహ్మమొక్కటే!

## సద్గురు శ్రీ నాన్నగారి అద్వైత బోధనలు

గౌరవ సంపాదకులు

డా. యస్. వి. ప్రసాద్, ఐ.ఎ.యస్

కె. వి. రమణ, ఐ.ఎ.యస్

శ్రీ రమణ క్షేత్రం,

జిన్నూరు.

# ఉన్నది బ్రహ్మమొక్కటే!

ప్రథమ ముద్రణ : 2010
ప్రతులు : 2000

© శ్రీ రమణ క్షేత్రం, జిన్నూరు

వెల: రూ.50/-

ప్రకాశకులు :
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు - 534 265, ప.గో. జిల్లా.

ప్రతులకు:
1. శ్రీ యస్. రామచంద్రరాజు,
MIG 59, హౌసింగ్ బోర్డ్ కాలని,
పాలకొల్లు-534260, ప.గో. జిల్లా.
ఫోన్: 9440366246.

2. శ్రీమతి యస్. స్వరాజ్య లక్ష్మి
82/2 RT, మలక్‌పేట,
మున్సిపల్ కాలని,
హైదరాబాద్-500036.
ఫోన్: 9849355253.

ముద్రణ :
కళాజ్యోతి ప్రాసెస్ ప్రై. లిమిటెడ్
ఆర్టీసీ క్రాస్ రోడ్స్, హైదరాబాద్-500020.
ఫోన్ : 040-27645536

"ప్రపంచము, బ్రహ్మము" అని రెండు వేరువేరుగా లేవు, ఉన్నది బ్రహ్మమొక్కటే! అజ్ఞానములో ఉన్నప్పుడు ఆ బ్రహ్మమే మనకు ప్రపంచముగా కనిపిస్తోంది. అలా కాకుండా బ్రహ్మము బ్రహ్మముగా కనిపించినప్పుడు ఇక ప్రపంచం లేదు.

– సద్గురు శ్రీ నాన్నగారు



ఆది గురువు, పరమ గురువు శ్రీ దక్షిణామూర్తి

మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ తత్త్వం



కృష్ణం వందే జగద్గురుమ్



జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు



భగవాన్ శ్రీరమణ మహర్షి

# ముందు మాట

గురు పరంపరను ఆరాధించటం ముందుగా మనం చేయవలసిన పని. వారి అమూల్యమైన బోధనలను మననం చేసుకోవటమే వారిని స్తుతించటం అవుతుంది. శ్రీగురుగీతలో చెప్పినట్లు "గురువే అన్నిటికి ఆది; గురువును మించిన తత్త్వం లేదు, తపస్సు లేదు జ్ఞానం లేదు; సాక్షాత్తూ ఆ పరమేశ్వరుడే స్వయంగా మనుష్య దేహంలోకి వచ్చి 'గురువు' అనే పేరును స్వీకరించి రహస్యంగా భూమి మీద తిరుగుతూ ఉంటాడు."

కొందరి మాట మధురం. కొందరి చూపు కోమలం. కొందరి నైజం కరుణాపూరితం. కొందరి హృదయం ప్రేమమయం. కొందరి ప్రేమ నిస్వార్థం. కొందరి నడవడిక నిరాడంబరం. కొందరి పరిచయం అమూల్యం. కొందరి సాంగత్యం ఆహ్లాదకరం. ఈ లక్షణాలలో కొన్నిమాత్రమే కొందరిలో ఉండవచ్చు. కాని అన్నీ రాశీభూతమై ఒక్కరిలో కనబడటం అసాధారణం. అటువంటి అసాధారణ మహామనీషి సద్గురు శ్రీ నాన్నగారు.

"యాభై సంవత్సరాలుగా రమణుడే నా జీవితానికి కేంద్రం. ఆయన జీవితమూ, బోధనలూ నన్ను చాలా ప్రభావితం చేశాయి. ఆయన నాకు లోచూపు అనుగ్రహించారు. సత్యాన్వేషకుడిగా నన్ను తీర్చిదిద్దారు" అని ఎంతో వినమ్రంగా పలికే భూపతిరాజు వెంకట లక్ష్మీ నరసింహరాజుగారిని ప్రేమతో భక్తులు "నాన్నగారు" అని పిలుస్తారు.

"అక్షర జ్ఞానం లేని వారికి ఆధ్యాత్మిక విద్యను అందించడమే నా గమ్యం" అంటూ నిరంతరం జ్ఞాన యజ్ఞాలు చేసే అలుపెరుగని కర్మయోగి సద్గురు శ్రీనాన్నగారు.

గత పది సంవత్సరాలుగా శ్రీనాన్నగారితో నాకు పరిచయం. ప్రథమ దర్శనంలోనే అనిర్వచనీయమైన శాంతిని పొందాను. ఆ తరువాత వారిని కలిసిన ప్రతిసారీ ఆ ప్రశాంతత పెరుగుతూ వచ్చింది. మెల్లమెల్లగా శ్రీనాన్నగారు చెబుతున్న మాటలను శ్రవణం చేస్తున్న కొద్దీ జిజ్ఞాస పెరిగింది.

మా ఇంటికివచ్చి ఆతిథ్యాన్ని స్వీకరించ వలసిందిగా శ్రీనాన్నగారిని కోరిన కొంత కాలానికి ఎదురు చూసిన ఆ అమృత ఘడియలు వచ్చాయి. ఫిబ్రవరి 2010లో కొత్తగూడెంలో మా ఇంటికి వచ్చి మమ్మల్ని ఆనందపరవశుల్ని చేయ్యటమేకాక అమూల్యమైన వారి బోధనలతో అనుగ్రహించారు. అష్టావక్రుడు, జనకుడు, శ్రీ శంకరులు మొదలైన జ్ఞానులు చెప్పినవి చదువుతున్నప్పుడు నాకు కలిగిన సందేహాలను వారి ముందుంచాను. ఒక జ్ఞాని అంతర్యాన్ని మరొక జ్ఞాని మాత్రమే బోధించగలరు కదా! ఆ మహాత్ముల బోధనలలోని అంతరార్థాన్ని సులభంగా అర్థమయ్యేటట్లు తమదైన విశిష్ట శైలిలో సద్గురు శ్రీనాన్నగారు బోధించారు. ఆ బోధనలకు అక్షర రూపమే ఈ పుస్తకం.

ఈ పుస్తకం గురించి శ్రీ నాన్నగారి వాక్యములలోనే చెప్పాలంటే: మనం ఈ లోకంలోకి ఆత్మానుభవం పొందటమనే ప్రధానమైన గమ్యంతో వచ్చాం. అందువలన మనస్సును బాహ్య విషయచింతనలతో క్షోభపెట్టకుండా దైవముపై ఏకచింతన ద్వారా లేదా విచారణ మార్గం ద్వారా లేదా మరో మార్గం ద్వారా మనోనాశనం జరిగి మన సహజస్థితిని పొందేటందుకు మనం సాధన చేయాలి. ఏమార్గంలో వెళ్ళినా, చివరికి జ్ఞానంలోకే రావాలి. నువ్వు వేరు, నేను వేరు అని మొదట్లో దేవుడి గురించి అనుకున్నా చివరికి నేను లేను అంతా నువ్వే అనే సంగతి జీవుడికి తెలిసివస్తుంది. ఈలోపు బ్రహ్మేతరముగా ఏది కనిపించినా అది సంసారమే! ఆ జ్ఞానానికి సంబంధించిన అద్వైత బోధనలు మనం అనేక విధాలుగా శ్రవణం చేసి, మననం చేసి, ధ్యానం చేసి దుఃఖం నుండి విడుదలపొంది బ్రహ్మానందమును పొందాలి! అందుకు మార్గదర్శకంగా ఉండే శ్రీ నాన్నగారి బోధనలను సాధకులకు అందచేయుటమే ఈ పుస్తకం యొక్క ఉద్దేశ్యం!

ఈ పుస్తకములో ఎనిమిది అధ్యాయాలు ఉన్నాయి. ప్రతి అధ్యాయములోనూ ఎన్నో అమూల్యమైన విషయాలున్నాయి. "శ్రవణం కంటే మననం వంద రెట్లు మంచిది" అని వివేక చూడామణిలో శ్రీ శంకరాచార్యుల వారు చెప్పారు. అందుకే ప్రతి అధ్యాయం చివరలో ఆ అధ్యాయం సారాంశాన్ని "మననం చేయదగిన వాక్యాలు"గా పొందుపరచడం జరిగింది.

సద్గురు శ్రీనాన్నగారి బోధనలకు గౌరవ సంపాదకత్వం వహించే అపురూపమైన అవకాశం వారు నాకిచ్చినందుకు వారికి శిరస్సు వంచి పాదాభివందనం చేసుకుంటున్నాను.

దేవాదాయ కమీషనర్ శ్రీ జె. యస్.వి. ప్రసాద్‌గారు గౌరవ ముఖ్య సంపాదకులుగా గురుతర బాధ్యతని నిర్వహించి ఈ పుస్తకాన్ని సాధకులకు ఉపయోగపడే రీతిలో తీర్చిదిద్దారు. విధి నిర్వహణలో విశ్రాంతి నెరుగని వారు ఈ జ్ఞాన యజ్ఞంలో భాగస్వాములై అందించిన సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ పుస్తకం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకోవడానికి కార్యదక్షులై అండగా నిలిచిన సింగరేణి సంస్థ ఉద్యోగులు శ్రీ రమణగారికి, శ్రీ మౌలానాగారికి మరియు శ్రీ కృష్ణస్వామిగారికి,చక్కని సూచనలు చేసిన శ్రీ సుధీర్‌గారికి, శ్రీమతి స్వరాజ్యలక్ష్మిగారికి మరియు అర్ధాంగి శ్రీమతి ఈశ్వరికి, ఇంకా... ఎందరో మహానుభావులు, అందరికీ కృతజ్ఞతాపూర్వక ధన్యవాదములు.

శ్రీనాన్నగారు చెప్పిన మాటలను ఆచరణలో పెట్టడమే వారికి మనమిచ్చే గురుదక్షిణ - ఇందులో ప్రతి ఒక్కరూ సఫలీకృతులు కావాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ...

కె.వి.రమణ

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ప్రపంచము ఇంద్రజాలముతో సమానమైనది | 1 |
| 2. | విషయచింతన విషముతో సమానం | 18 |
| 3. | ఏకచింతన ద్వారా మనోనాశనం | 26 |
| 4. | ఆత్మచిత్తుడు సర్వాన్ని మరిచిపోవాలి | 41 |
| 5. | భక్తి అంటే ప్రేమ, పరాభక్తి అంటే జ్ఞానం | 58 |
| 6. | 'నేను' అనేవానికి బ్రహ్మము స్ఫురించాలి | 77 |
| 7. | మీకు సత్యాన్వేషణ చేసే స్వేచ్ఛ ఉంది | 92 |
| 8. | అనాసక్తునికే అనంతమైన సుఖం | 123 |